# Andhra Jyothi

## 'పంచాయతీ కార్యదర్శుల ఖాళీలు భర్తీ చేయండి'

గన్నవరం, సెప్టెంబరు 11: రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న గ్రామ పంచాయతీ కార్యదర్శుల భర్తీకి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఏపీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జీటీవీ రమణ కోరారు. కృష్ణా జిల్లా గన్నవరంలో ఆదివారం జరిగిన పంచాయతీ కార్యదర్శుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 8,900 మంది కార్యదర్శులకుగాను 6వేల మందే పని చేస్తున్నారన్నారు.